


# కెరటం న్యూస్

( సామాన్యుడి ఆయుధం )




Published from.. Hyderabad, Khammam, Warangal, Nalgonda

సంపుటి : 04 సంచిక : 338 | శుక్రవారం 02 జనవరి 2026 | ఎడిటర్ : వనం నాగయ్య | పేజీలు : 4 ఫోన్ : 9441877695

## డిసెంబర్‌లో సరికొత్త రికార్డు సృష్టించిన యూపిఐ ట్రాన్సాక్షన్లు



**న్యూస్ డెస్క్, 01 జనవరి (కెరటం న్యూస్):** దేశంలో డిజిటల్ పేమెంట్స్ రోజురోజుకూ ఆదరణ పొందుతోంది. యూపీఐ (యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్ ఫేస్) వాడకంలో భారత్ సరికొత్త రికార్డులను సృష్టిస్తోంది. తాజాగా నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా విడుదల చేసిన డేటా ప్రకారం.. డిసెంబర్ లో మన దేశంలో యూపీఐ ట్రాన్సాక్షన్లు భారీగా పెరిగాయి. ఒక్క నెలలోనే ఏకంగా 21.6 బిలియన్ లావాదేవీలు జరిగినట్లు గణాంకాలు చెబుతున్నాయి.

## కొత్త సంవత్సరంలో బిగ్ షాక్.. రూ. 111 పెరిగిన సిలిండర్ ధర



**న్యూస్ డెస్క్, 01 జనవరి (కెరటం న్యూస్):** గత కొద్ది నెలలుగా స్థిరంగా ఉంటున్న గ్యాస్ సిలిండర్ ధరలను ఆయిల్ కంపెనీలు భారీగా పెంచాయి. నూతన సంవత్సర వేళ వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధరలు పెంచుతూ చమురు మార్కెటింగ్ కంపెనీలు నిర?యం తీసుకున్నాయి. జనవరి 1 అమల్లోకి వచ్చేలా 19 కిలోల కమర్షియల్ ఎల్పీజీ సిలిండర్ ధరను రూ. 111 పెంచాయి. ఈ పెంపుతో దేశ రాజధాని ఢిల్లీలో 19 కిలోల కమర్షియల్ సిలిండర్ ధర రూ. 1691.50 కి చేరుకుంది. అలాగే రాష్ట్ర రాజధాన హైదరాబాద్ నిన్నటి వరకు 1595.50కి లభించగ.. పెరిగిన ధరతో నేటి నుంచి రూ. 1706. 50 లకు ధరకు అందుబాటులో ఉంది.

## తాగునీటిలో కలిసిన డ్రైనేజీ నీరు..

### ఏడుగురు మృతి100 మందికిపైగా ఆస్పత్రిపాలు, ఇద్దరు అధికారులపై వేటు



**న్యూస్ డెస్క్, 01 జనవరి (కెరటం న్యూస్):** మధ్యప్రదేశ్‌లోని ఇండోర్ నగరంలో కలుషిత నీరు పెను విషాదాన్ని నింపింది. భగీరథ్‌పురా ప్రాంతంలో మున్సిపల్ నీటిని తాగిన సుమారు 7 మంది ప్రాణాలు కోల్పోవడం తీవ్ర దుమారం రేపుతోంది. ఆ నీటిని తాగిన మరో 100 మందికి పైగా అస్వస్థతకు గురై ఆస్పత్రి పాలయ్యారు. వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు డాక్టర్లు తెలిపారు. అయితే దేశంలోనే అత్యంత స్వచ్ఛమైన నగరంగా పేరొందిన ఇండోర్ నగరంలో ఈ ఘటన చోటుచేసుకోవడం తీవ్ర కలకలం రేపుతోంది.

భగీరథ్‌పురా ప్రాంతంలో గత కొన్ని రోజులుగా సరఫరా అవుతున్న మున్సిపల్ నీటిని తాగిన స్థానికులు.. వాంతులు, విరేచనాలు, తీవ్రమైన డీహైడ్రేషన్‌కు గురయ్యారు. తాజా నివేదికల ప్రకారం.. ఈ ఘటనలో ఇప్పటివరకు ఏడుగురు మరణించినట్లు తెలుస్తోంది. 116 మందికి పైగా వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. మెయిన్ నీటి సరఫరా పైప్‌లైన్ పైన ఒక మరుగుదొడ్డి నిర్మించారని.. ఆ పైప్‌లైన్ లీకేజీ వల్ల అక్కడ ఉన్న డ్రైనేజీ నీరు తాగునీటిలో కలిసిపోయిందని ప్రాథమిక విచారణలో అధికారులు తేల్చారు.అయితే డిసెంబర్ 25వ తేదీ నుంచి సరఫరా అవుతున్న నీరు తీవ్ర దుర్వాసన వస్తోందని స్థానికులు ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోలేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

## రైతులకు యూరియా కష్టాలు.. మంత్రి తుమ్మల కీలక ప్రకటన



**న్యూస్ డెస్క్, 01 జనవరి (కెరటం న్యూస్):** తెలంగాణలో యూరియా కొరత లేదని ప్రభుత్వం నొక్కి చెబుతున్నా.. క్షేత్రస్థాయిలో రైతుల అవస్థలు మాత్రం తగ్గడం లేదు. ఒకవైపు సచివాలయం వేదికగా మంత్రి సమీక్షలు నిర్వహిస్తుంటే.. మరోవైపు గ్రామాల్లో రైతులు తెల్లవారుజామునే చలిలో క్యూలైన్లలో నిలబడాల్సిన పరిస్థితి నెలకొంది. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బుధవారం సచివాలయంలో యూరియా పంపిణీపై ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఎక్కడా ఎరువుల కొరత లేదని స్పష్టం చేశారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా సుమారు 2 లక్షల టన్నుల యూరియా నిల్వలు ఉన్నాయని ఇప్పటికే 4 లక్షల టన్నులను రైతులకు అందజేశామని వెల్లడించారు.

మండల అధికారులు, ఏఓలు క్షేత్రస్థాయిలో పర్యటించి సరఫరాను పర్యవేక్షించాలని ఆదేశించారు. సాంకేతికత వినియోగంపై స్పందిస్తూ.. మొబైల్ యాప్ ద్వారా ఇప్పటికే సుమారు లక్ష మంది రైతులు 3.19 లక్షల బస్తాల యూరియాను కొనుగోలు చేశారని మంత్రి వివరించారు. మంత్రి ప్రకటనలు ఎలా ఉన్నా.. ఖమ్మం జిల్లా కొణిజర్లలో బుధవారం కనిపించిన దృశ్యాలు పరిస్థితి తీవ్రతను చాటిచెబుతున్నాయి.

## తొలి వందే భారత్ స్లీపర్ ఈ రూట్‌లోనే.. ప్రకటించిన రైల్వే మంత్రి


**న్యూస్ డెస్క్ 01 జనవరి (కెరటం న్యూస్):** రైలు ప్రయాణికులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఎంతో ఆత ృతగా ఎదురుచూస్తున్న వందే భారత్ స్లీపర్ రైళ్లు త్వరలో పట్టాలెక్కనున్నట్లు ప్రకటించింది. తొలి రైలు గౌహతి-కోల్‌కతా మధ్య అందుబాటులోకి రానున్నట్లు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ గురువారం ప్రకటించారు. ఈ రైలు సేవలను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జెండా ఊపి ప్రారంభించనున్నట్లు వెల్లడించారు.

విలేకరు సమావేశంలో అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ.. 'వందే భారత్ స్లీపర్ రైలు టెస్ట్ డ్రైవ్ పూర్తైంది. త్వరలో ఈ రైళ్లు ప్రయాణికులకు అందుబాటులోకి రానున్నాయి. తొలి రైలు గౌహతి-కోల్‌కతా మధ్య అందుబాటులోకి వస్తుంది. రాబోయే రోజుల్లో ఈ మార్గంలో వందే భారత్ స్లీపర్ రైలు సేవలను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జెండా ఊపి ప్రారంభిస్తారు. వందే భారత్ స్లీపర్.. ప్రయాణికులకు ప్రపంచ స్థాయి సౌకర్యాలు, మెరుగైన భద్రత, రాత్రిపూట సుదూర ప్రయాణాలకు ఆధునిక ప్రయాణ అనుభవాన్ని అందిస్తుంది' అని తెలిపారు. జనవరి 18-19 తేదీల్లో ఈ ప్రారంభోత్సవం ఉండొచ్చని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి పేర్కొన్నారు.




వందేభారత్ స్లీపర్182 వేగం: భారతీయ రైల్వేశాఖ ప్రతిష్టాత్మకంగా వందే భారత్ రైళ్లను ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. ఇప్పటికే దేశవ్యాప్తంగా పలు మార్గాల్లో ఈ రైళ్లు పరుగులు తీస్తున్నాయి. 2019లో ప్రారంభించిన వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌కు మంచి ఆదరణ లభిస్తున్నది. ఈ క్రమంలో రైల్వేశాఖ స్లీపర్ వర్షన్ అందుబాటులోకి తెచ్చింది. ఈ వందే భారత్ స్లీపర్ రైళ్లు మరికొన్ని రోజుల్లో పట్టాలెక్కించేందుకు సిద్ధమవుతోంది. ఇందులో భాగంగానే ఇప్పటికే ఈ రైలుకు ట్రయల్ రన్స్ చేపడుతున్నారు. రైలు వేగాన్ని పెంచేందుకు పలు పరీక్షలు నిర్వహిస్తున్నారు.

## అణుశక్తి కేంద్రాల సమాచారాన్ని పంచుకున్న ఇండియా, పాకిస్థాన్



**న్యూస్ డెస్క్, 01 జనవరి (కెరటం న్యూస్):** భారత్, పాకిస్థాన్ దేశాలు అణుశక్తి కేంద్రాల సమాచారాన్ని పంచుకున్నాయి. అణు కేంద్రాల జాబితాను రెండు దేశాలు గురురువారం ఇచ్చి పుచ్చుకున్నాయి. అటామిక్ కేంద్రాలపై దాడి చేయరాదు అన్న ఉద్దేశంతో ఆ స్థావరాల వివరాలను రెండు దేశాలు పరస్పరం పంచుకున్నాయి. సుమారు మూడు దశాబ్ధాల నుంచి ఈ ప్రక్రియ కొనసాగుతున్నది. పెహల్గామ్ ఉగ్రదాడి, ఆపరేషన్ సింధూర్ తర్వాత రెండు దేశాల మధ్య సరైన సంబంధాలు లేవు. అయినా కానీ రెండు దేశాలు పూర్తి స్థాయిలో అణు కేంద్రాల సమాచారాన్ని అందజేసుకున్నాయి.

## తాళం వేసిన అధికారి ఇంటి నుంచి 75 లక్షల నగదు రికవరీ



## న్యూఇయర్ వేళ రష్యాపై భారీ డ్రోన్ దాడి.. 24 మంది మృతి



## మున్సిపల్ ఎన్నికల్లో వింత ఘటన.. ప్రత్యర్థి ఫారాలు చింపేసి ఏం చేశాడంటే..!



## ముగ్గురు చిన్నారులను హత్య చేసి ఆత్మహత్య చేసుకున్న తండ్రి..!



# కూలీల సమస్యకు పరిష్కారం



- జనవరి నుంచే పూర్తి స్థాయిలో వ్యవసాయ యాంత్రీకరణ
- రూ.101.83 కోట్ల బడ్జెట్‌తో పథకానికి ఊపిరి
- ఎస్సీ-ఎస్టీ మహిళా రైతులకు 50% సబ్సిడీ
- ఎం-ప్యానెల్ విధానం ద్వారా పారదర్శక కొనుగోలు
- జియో ట్యాగింగ్, ఏఐ టెక్నాలజీతో యంత్రాల పర్యవేక్షణ
- చిన్న, సన్నకారు రైతులకు పెద్ద ఊరటగా పథకం
- 15 రకాల వ్యవసాయ పనిముట్లకు సబ్సిడీ
- రాష్ట్రవ్యాప్తంగా 5.50 లక్షల దరఖాస్తులు
- ఇతర రాష్ట్రాల కూలీలపై ఆధారపడే అవసరం తగ్గే అవకాశం


మిగతా 2 లో

తెలంగాణ రాష్ట్రంలోని రైతాంగానికి సాగు పనుల్లో ఎదురవుతున్న కూలీల కొరతను అధిగమించేందుకు ప్రభుత్వం ఒక కీలక అడుగు వేస్తోంది. ఈ జనవరి మాసం నుండి వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని పూర్తిస్థాయిలో అమలులోకి తీసుకువచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేసింది. ఆధునిక యంత్రాల వినియోగం ద్వారా సాగు వ్యయాన్ని తగ్గించి.. రైతులకు ఆర్థికంగా వెసులుబాటు కల్పించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశం. ఈ పథకం కింద 2025-26 ఆర్థిక సంవత్సరానికి ప్రభుత్వం సుమారు 101.83 కోట్ల రూపాయలను కేటాయించింది.

## ఫిబ్రవరి 1 నుంచి భారీగా పెరగనున్న సిగరెట్, పాన్ మసాలా ధరలు



## స్విట్జర్లాండ్ పేలుడు ఘటన.. 40కి చేరిన మృతుల సంఖ్య



## పందెం కట్టి పెన్ను మింగిన విద్యార్థి.. మూడేళ్ల తర్వాత కడుపు నొప్పి



కెరటం న్యూస్



## తాగునీటిలో కలిసిన డ్రైనేజీ నీరు.. ఏడుగురు మృతి
## 100 మందికిపైగా ఆస్పత్రిపాలు, ఇద్దరు అధికారులపై వేటు

**న్యూస్ డెస్క్, 01 జనవరి (కెరటం న్యూస్):** మధ్యప్రదేశ్‌లోని ఇండోర్ నగరంలో కలుషిత నీరు పెను విషాదాన్ని నింపింది. భగీరథ్‌పురా ప్రాంతంలో మున్సిపల్ నీటిని తాగిన సుమారు 7 మంది ప్రాణాలు కోల్పోవడం తీవ్ర దుమారం రేపుతోంది. ఆ నీటిని తాగిన మరో 100 మందికి పైగా అస్వస్థతకు గురై ఆస్పత్రి పాలయ్యారు. వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు డాక్టర్లు తెలిపారు. అయితే దేశంలోనే అత్యంత స్వచ్ఛమైన నగరంగా పేరొందిన ఇండోర్ నగరంలో ఈ ఘటన చోటుచేసుకోవడం తీవ్ర కలకలం రేపుతోంది.

భగీరథ్‌పురా ప్రాంతంలో గత కొన్ని రోజులుగా సరఫరా అవుతున్న మున్సిపల్ నీటిని తాగిన స్థానికులు.. వాంతులు, విరేచనాలు, తీవ్రమైన డీహైడ్రేషన్‌కు గురయ్యారు. తాజా నివేదికల ప్రకారం.. ఈ ఘటనలో ఇప్పటివరకు ఏడుగురు మరణించినట్లు తెలుస్తోంది. 116 మందికి పైగా వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. మెయిన్ నీటి సరఫరా పైప్‌లైన్ పైన ఒక మరుగుదొడ్డి నిర్మించారని.. ఆ పైప్‌లైన్ లీకేజీ వల్ల అక్కడ ఉన్న డ్రైనేజీ నీరు తాగునీటిలో కలిసిపోయిందని ప్రాథమిక విచారణలో అధికారులు తేల్చారు.

అయితే డిసెంబర్ 25వ తేదీ నుంచి సరఫరా అవుతున్న నీరు తీవ్ర దుర్వాసన వస్తోందని స్థానికులు ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోలేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ ఘటనపై మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ. 2 లక్షల ఆర్థిక సాయం ప్రకటించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై కఠిన చర్యలకు ఆదేశించారు.

ఇందులో భాగంగా జోనల్ ఆఫీసర్ సాలిగ్రామ్ సితోలే.. అసిస్టెంట్ ఇంజనీర్ యోగేష్ జోషిలను ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు. సబ్ ఇంజనీర్ శుభమ్ శ్రీవాస్తవను విధుల్లోంచి తొలగిస్తూ సంచలన ఆదేశాలు జారీ చేశారు. ఈ ఉదంతంపై విచారణకు ఒక ఉన్నత స్థాయి కమిటీని కూడా ఏర్పాటు చేశారు.

ఈ ఘటనపై మధ్యప్రదేశ్‌లోని ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించింది. ఇండోర్ మేయర్ పుష్యమిత్ర భార్గవ, మున్సిపల్ కమిషనర్‌పై నేరపూరిత నరహత్య కింద కేసు నమోదు చేయాలని డిమాండ్ చేసింది. ప్రజల ఫిర్యాదులను పట్టించుకోకుండా మోహన్ యాదవ్ ప్రభుత్వం నూతన సంవత్సర వేడుకల్లో మునిగిపోయిందని తీవ్రంగా మండిపడింది.

# కూలీల సమస్యకు పరిష్కారం

ఈ నిధులలో కేంద్ర ప్రభుత్వం 60 శాతం వాటాను భరిస్తుండగా.. మిగిలిన 40 శాతాన్ని రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చుతోంది. ప్రాథమిక అంచనాల ప్రకారం.. ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న వారిలో 1.31 లక్షల మంది అర్హులైన రైతులను ఎంపిక చేశారు. వీరికి వివిధ రకాల వ్యవసాయ పనిముట్లను రాయితీపై అందజేస్తారు. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన మహిళా రైతులకు గరిష్టంగా 50 శాతం వరకు రాయితీ లభిస్తుంది. ఇతర వర్గాల రైతులకు 40 శాతం మేర రాయితీని ప్రభుత్వం కల్పిస్తోంది.

గతంలో ప్రభుత్వం స్వయంగా యంత్రాలను కొనుగోలు చేసి పంపిణీ చేసేది. కానీ ఇప్పుడు పారదర్శకత కోసం విధానాన్ని మార్చింది. ప్రభుత్వం 16 ప్రముఖ యంత్ర తయారీ కంపెనీలను ఎంపిక చేసి (ఎం ప్యానెల్) జాబితాలో చేర్చింది. రైతులు తమకు నచ్చిన కంపెనీ నుండి నేరుగా పనిముట్లను కొనుగోలు చేయవచ్చు. రైతు వాటా మినహాయించిజజ ప్రభుత్వం అందించే రాయితీ నేరుగా ఆయా కంపెనీల ఖాతాలకు చేరుతుంది.

పంపిణీ చేసిన యంత్రాలు దుర్వినియోగం కాకుండా ఉండేందుకు వ్యవసాయ శాఖ కఠిన నిబంధనలను అమలు చేస్తోంది. లక్ష రూపాయల కంటే ఎక్కువ విలువ కలిగిన యంత్రాలకు జియో ట్యాగింగ్ సౌకర్యాన్ని కల్పిస్తారు. అలాగే ఇతర చిన్నపాటి పరికరాలకు ఏఐ (కృత్రిమ మేధ) ఆధారిత టెలిమాటిక్స్ కిట్‌లను అమర్చుతారు. దీనివల్ల ఆ యంత్రం ఎక్కడ ఉంది.. ఎన్ని గంటల పాటు పొలంలో పని చేసింది అనే వివరాలను అధికారులు ఐదేళ్ల పాటు నిరంతరం పర్యవేక్షించవచ్చు.

రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 5.50 లక్షల మంది రైతులు ఈ పథకం కోసం దరఖాస్తు చేసుకోవడం విశేషం. రబీ సీజన్ ప్రారంభంలోనే ఈ యంత్రాలు అందుబాటులోకి వస్తే.. ఇతర రాష్ట్రాల నుండి కూలీలను రప్పించాల్సిన అవసరం ఉండదని రైతులు భావిస్తున్నారు. ఎనిమిది ఏళ్ల విరామం తర్వాత ఈ పథకం పునరుద్ధరణ జరగడంతో గ్రామాల్లో యువత కూడా వ్యవసాయం వైపు మొగ్గు చూపుతున్నారు.

ఐదెకరాల లోపు భూమి ఉన్న చిన్న, సన్నకారు రైతులు ఈ పథకానికి ప్రధానంగా అర్హులు. ట్రాక్టర్లతో నడిచే రోటోవేటర్లు, కోత యంత్రాలు, పిచికారీ యంత్రాలు, కలుపు తీసే పరికరాలు వంటి 15 రకాల పనిముట్లు ఇందులో ఉన్నాయి. లబ్ధిదారుల ఎంపిక కోసం మండల, జిల్లా స్థాయిలో ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేస్తున్నారు. రాజకీయ జోక్యం లేకుండా కేవలం అర్హత ఆధారంగానే ఎంపిక ప్రక్రియ జరుగుతుందని ప్రభుత్వం స్పష్టం చేసింది.

## రైతులకు యూరియా కష్టాలు.. మంత్రి తుమ్మల కీలక ప్రకటన



ఒక ప్రైవేటు దుకాణానికి యూరియా లోడ్ వచ్చిందన్న సమాచారంతో.. తెల్లవారుజామునే రైతులు ఎముకలు కొరికే చలిని సైతం లెక్కచేయకుండా బారులు తీరారు. కొణిజర్లతో పాటు మల్లుపల్లి, తుమ్మలపల్లి, బస్వాపురం వంటి పరిసర గ్రామాల నుంచి వందలాది మంది రైతులు, మహిళలు తరలిరావడంతో అక్కడ తీవ్ర గందరగోళం ఏర్పడింది.

పరిస్థితి అదుపు తప్పడంతో పోలీసులు రంగప్రవేశం చేయాల్సి వచ్చింది. సీఐ వెంకటప్రసాద్, ఎస్సై సూరజ్ ఆధ్వర్యంలో అధికారులు రైతులకు కూపన్లు పంపిణీ చేసి, నిల్వ ఉన్న బస్తాలను క్రమపద్ధతిలో అందజేశారు. ప్రభుత్వం వద్ద నిల్వలు ఉన్నా.. రైతులకు సకాలంలో అందకపోవడానికి పంపిణీ వ్యవస్థలో లోపాలే కారణమని విశ్లేషకులు భావిస్తున్నారు. అధికారులు పర్యవేక్షణ పెంచాలని, బ్లాక్ మార్కెట్ కు తరలకుండా చూడాలని రైతులు కోరుతున్నారు. ప్రస్తుతం పంటలకు యూరియా వేయాల్సిన కీలక సమయం కావడంతో, ప్రభుత్వం కేవలం లెక్కలకే పరిమితం కాకుండా ప్రతి మండల కేంద్రంలో తగినంత నిల్వలు ఉండేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. లేనిపక్షంలో సామాన్య రైతులు మరింత ఇబ్బందులకు గురయ్యే ప్రమాదం ఉంది.

# సిద్దిపేట జిల్లాలో యువతి దారుణ హత్య



**న్యూస్ డెస్క్, 01 జనవరి (కెరటం న్యూస్):** సిద్దిపేట జిల్లాలో ఓ యువతి దారుణ హత్యకు గురైంది. అనారోగ్య కారణాలతో హెల్త్ చెకప్ కోసం హైదరాబాద్ వెళ్తున్నానని చెప్పి ఇంటి నుంచి బయలుదేరింది. అంతలోనే హత్యకు గురైంది. ఈ ఘటన సిద్దిపేట జిల్లా వర్గల్ మండల పరిధిలోని నాచారం గ్రామంలో కలకలం రేపింది. గజ్వేల్ రూరల్ సీఐ మహేంధర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. తూప్రాన్ మండలం ఇస్లాంపూర్ గ్రామానికి చెందిన జోడు నర్సింహులు కుమార్తె మంతూర్ కల్పన (26) కు ఆరేళ్ల క్రితం కన్యారం గ్రామాణికి చెందిన గణేష్ తో వివాహం జరిగింది. గత ఆరు నెలలుగా భర్తతో గొడవలు జరుగుతుండటంతో ఆమె ఇస్లాంపూర్ లోని తల్లి ఇంటివద్దనే ఉంటున్నారు. ఈ క్రమంలో డిసెంబర్ 30వ తేదీ సాయంత్రం హెల్త్ చెకప్ కోసం హైదరాబాద్ వెళ్తున్నానని ఇంట్లో చెప్పి వెళ్ళింది. అయితే డిసెంబర్ 31 అర్ధరాత్రి సమయంలో ఎవ్వరో గుర్తు తెలియని వ్యక్తులు ఆమె మెడకు వైర్ గట్టిగా బిగించి హత్య చేసి.. మృతదేహాన్ని నాచారం గ్రామ శివారులో పడేశారు. మృతురాలు తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు హత్య కేసుగా నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్టు సీఐ మహేందర్ రెడ్డి తెలిపారు.

# పందెం కట్టి పెన్ను మింగిన విద్యార్థి.. మూడేళ్ల తర్వాత కడుపు నొప్పి రావడంతో

**న్యూస్ డెస్క్, 01 జనవరి (కెరటం న్యూస్):** స్నేహితుల మధ్య చాలెంజ్ లు విసురుకోవడం కామనే. ఇలాంటి సరదాలతో చాలా మంది ప్రాణాల మీదకు తెచ్చుకున్న ఘటనలు చూశాం. అయితే సహచర విద్యార్థులతో రూ.50 పందెం కట్టి పెన్ను మింగిన 9 తరగతి విద్యార్థి ఘటన కలకలం రేపింది. మూడేళ్ల క్రితం ఈఘటన జరగగా ఇప్పుడు తీవ్రమైన కడుపునొప్పి రావడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. ఆంధ్రప్రదేశ్ లోని గుంటూరులోని కొత్తపేటకు చెందిన శ్రీనివాసరావు, లక్ష్మీ సుజాతల కుమారుడు మురళీకృష్ణ(16) ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్ చదువుతున్నాడు. ఇటీవల తీవ్రమైన కడుపునొప్పి వచ్చినా ఆ విషయం తల్లిదండ్రులకు చెప్పకుండా దాచాడు.

అలా విషయం వెలుగులోకి: డిసెంబర్ 18న కడుపునొప్పితో విలవిల్లాడుతుండటంతో ఏం జరిగిందో తెలియక అతడి తల్లిదండ్రులు ఆందోళన చెందారు. అయినా మురళీ కృష్ణ మాత్రం అసలు విషయం చెప్పలేదు. అయితే మూడేళ్ల కిందట పందెం కాసి పెన్ను మింగిన విషయాన్ని స్నేహితులు మురళీకృష్ణ తల్లిదండ్రులకు చెప్పడంతో వారు షాక్‌కు గురయ్యారు. వెంటనే చికిత్స కోసం గుంటూరు జీజీహెచ్ కు తరలించారు. అక్కడ వైద్యులు మురళీకృష్ణ కు సీటీ స్కాన్ చేసి కడుపులో పెన్ను ఉన్నట్లు నిర్ధారించారు. అనంతరం ఎలాంటి శస్త్రచికిత్స లేకుండానే కడుపులోనుంచి పెన్నును బయటకు తీయడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

## స్విట్జర్లాండ్ పేలుడు ఘటన.. 40కి చేరిన మృతుల సంఖ్య

**న్యూస్ డెస్క్, 01 జనవరి (కెరటం న్యూస్):** నూతన సంవత్సరం వేళ స్విట్జర్లాండ్ లో పెను విషాద ఘటన చోటుచేసుకుంది. బార్ లో న్యూ ఇయర్ వేడుకలు జరుగుతుండగా.. స్థానిక కాలమానం ప్రకారం అర్ధరాత్రి 1.30 గంటలకు భారీ శబ్దంతో పేలుడు జరిగింది. స్కీ రిసార్ట్ నగరం క్రాన్స్ మోంటానాలో ఉన్న బార్ లో జరిగిన ప్రమాదంలో మృతుల సంఖ్య 40కి చేరిందని అధికారులు తెలిపారు. పేలుడు ధాటికి భారీగా మంటలు చెలరేగినట్లు తెలుస్తోంది. పోలీసులు, రెస్క్యూ టీమ్స్, అగ్నిమాపక సిబ్బంది స్పాట్ కు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రమాద సమయంలో బార్ లో 100 మందికి పైగా ప్రజలు ఉన్నట్లు సమాచారం. మృతుల సంఖ్య మరింత పెరిగే ఛాన్స్ ఉందని పోలీసులు, అధికారులు చెబుతున్నారు. ఈ పేలుడుకు గల కారణాలు ఇంకా తెలియలేదని, దానిపై దర్యాప్తు చేస్తున్నామని స్థానిక పోలీసులు వెల్లడించారు. బాధిత కుటుంబాలకు సమాచారం అందించేందుకు ప్రత్యేక హెల్ప్ లైన్ ఏర్పాటు చేశారు. భారీ పేలుడుతో ఆ ప్రాంత ప్రజలు ఉలిక్కిపడ్డారు. పేలుడుకు సంబంధించిన వీడియోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి.

# డిసెంబర్‌లో సరికొత్త రికార్డు సృష్టించిన యూపిఐ ట్రాన్సాక్షన్లు

వీటి విలువ రూ.27.97 లక్షల కోట్లుగా నమోదవ్వగా.. గతేడాదితో పోలిస్తే లావాదేవీలు 29 శాతం పెరిగింది.

యూపీఐతోపాటు పెరిగిన ఐఎంపీఎస్ ట్రాన్సాక్షన్లు

2025 నవంబర్ నెల కంటే డిసెంబరులో లావాదేవీలు పెరగడంతో.. డిజిటల్ చెల్లింపులకు ఎంత డిమాండ్ ఉందో స్పష్టంగా కనిపిస్తోంది. డిసెంబరులో రోజువారీ సగటు లావాదేవీల విలువ రూ.90,217 కోట్లుగా ఉండగా.. రోజుకు సగటున 698 మిలియన్ లావాదేవీలు జరిగాయి. యూపీఐ లావాదేవీలతో పాటు ఐఎంపిఎస్ ట్రాన్సాక్షన్లు కూడా పెరిగాయి. డిసెంబర్ నెలలో రూ.6.62 లక్షల కోట్ల విలువైన లావాదేవీలు జరిగాయి.

దేశంలో 709 యాక్టివ్ క్యూఆర్ కోడ్స్

ఇక దేశంలో క్యూఆర్ కోడ్స్ వినియోగం కూడా పెరిగింది. వరల్డ్ లైన్ ఇండియా రిపోర్ట్ ప్రకారం.. దేశంలో 709 మిలియన్ల యాక్టివ్ యూపీఐ క్యూఆర్ కోడ్స్ ఉన్నాయి. రూ.5 వస్తువు కొన్నా క్యూఆర్ కోడ్ పేమెంట్స్ చేస్తున్నారు. కిరాణాషాపులు, మందుల దుకాణాలు, రవాణా కేంద్రాలు, గ్రామీణ కేంద్రాల్లో స్కాన్ అండే పే ను వాడుతున్నారు. భారత్ డిజిటల్ పవర్ హౌస్ గా మారడంలో ఈ గణాంకాలు కీలకపాత్ర పోషిస్తున్నాయి.

# కొత్త సంవత్సరంలో బిగ్ షాక్.. రూ. 111 పెరిగిన సిలిండర్ ధర

**న్యూస్ డెస్క్, 01 జనవరి (కెరటం న్యూస్):** గత కొద్ది నెలలుగా స్థిరంగా ఉంటున్న గ్యాస్ సిలిండర్ ధరలను ఆయిల్ కంపెనీలు భారీగా పెంచాయి. నూతన సంవత్సర వేళ వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధరలు పెంచుతూ చమురు మార్కెటింగ్ కంపెనీలు నిర?యం తీసుకున్నాయి. జనవరి 1 అమల్లోకి వచ్చేలా 19 కిలోల కమర్షియల్ ఎల్పీజీ సిలిండర్ ధరను రూ. 111 పెంచాయి. ఈ పెంపుతో దేశ రాజధాని ఢిల్లీలో 19 కిలోల కమర్షియల్ సిలిండర్ ధర రూ. 1691.50 కి చేరుకుంది. అలాగే రాష్ట్ర రాజధాన హైదరాబాద్ నిన్నటి వరకు 1595.50కి లభించగ.. పెరిగిన ధరతో నేటి నుంచి రూ. 1706. 50 లకు ధరకు అందుబాటులో ఉంది. కేవలం కమర్షియల్ సిలిండర్లనే కాకుండా, 5 కిలోల ఎఫ్‌టిఎల్ సిలిండర్ల ధరను కూడా రూ. 27 పెంచుతున్నట్లు కంపెనీలు ప్రకటించాయి. ఇదిలా ఉంటే కొత్త సంవత్సరం వేల దేశంలోని సామాన్య ప్రజలకు ఊరటనిస్తూ 14.2 కిలోల గృహ వినియోగ ఎల్పీజీ సిలిండర్ల ధరల్లో మాత్రం ఆయిల్ కంపెనీలు ఎటువంటి మార్పు చేయలేదు. కాగా నూతన సంవత్సర ప్రారంభంలోనే వాణిజ్య సిలిండర్ ధరలు పెరగడం హోటళ్లు, రెస్టారెంట్ల నిర్వాహకులపై అదనపు భారం పడింది.

## తాళం వేసిన అధికారి ఇంటి నుంచి 75 లక్షల నగదు రికవరీ

**న్యూస్ డెస్క్, 01 జనవరి (కెరటం న్యూస్):** ఒడిశా లో అదనపు రెవన్యూ అధికారి జితేంద్ర కుమార్ పండాకు చెందిన అత్త ఇంట్లో నుంచి విజిలెన్స్ అధికారులు 75 లక్షల నగదు రికవరీ చేశారు. కటక్ జిల్లాలోని బరాంగ్‌లో ఈ ఘటన జరిగింది. తాళం వేసిన ఇంటిని అధికారులు సోదాలు చేశారు. అ అధికారి నుంచి మొత్తం 82 లక్షల నగదుతో పాటు బంగారం, స్థిరాస్తులను సీజ్ చేశారు. రెవన్యూ అధికారి పండా ఇంట్లోనే అతని అత్త ఉంటోంది. ఇంటి నుంచి రికవరీ చేసిన డబ్బును ఇంకా లెక్కిస్తున్నట్లు అధికారులు చెప్పారు. విజిలెన్స్ సోదాల్లో ఆ అధికారి అనేక స్థిరాస్తులు ఉన్నట్లు తేలింది. భువనేశ్వర్‌లోనే మూడు ట్రిపుల్ స్టోరీ బిల్డింగ్‌లు, రెండు బీహెచ్‌కే ఫ్లాట్ ఉన్నది. ఖోర్ధా జిల్లాలో డబుల్ స్టోరీ బిల్డింగ్ ఉన్నది. నాలుగు ఖరీదైన ప్లాట్లు ఉన్నాయి. భువనేశ్వర్‌లోని చాలా సంపన్నమైన ప్రాంతంలో ఆ ప్లాట్లు ఉన్నాయి. మరో లొకేషన్ నుంచి 7 లక్షల నగదు, వంద గ్రాముల బంగారాన్ని సీజ్ చేశారు. ఎస్బీఐ బ్యాంకుకు చెందిన లాకర్ వివరాలను సేకరిస్తున్నారు.

# అణుశక్తి కేంద్రాల సమాచారాన్ని పంచుకున్న ఇండియా, పాకిస్థాన్

**న్యూస్ డెస్క్, 01 జనవరి (కెరటం న్యూస్):** భారత్, పాకిస్థాన్ దేశాలు అణుశక్తి కేంద్రాల సమాచారాన్ని పంచుకున్నాయి. అణు కేంద్రాల జాబితాను రెండు దేశాలు గురురువారం ఇచ్చి పుచ్చుకున్నాయి. అటామిక్ కేంద్రాలపై దాడి చేయరాదు అన్న ఉద్దేశంతో ఆ స్థావరాల వివరాలను రెండు దేశాలు పరస్పరం పంచుకున్నాయి. సుమారు మూడు దశాబ్ధాల నుంచి ఈ ప్రక్రియ కొనసాగుతున్నది. పెహల్గామ్ ఉగ్రదాడి, ఆపరేషన్ సింధూర్ తర్వాత రెండు దేశాల మధ్య సరైన సంబంధాలు లేవు. అయినా కానీ రెండు దేశాలు పూర్తి స్థాయిలో అణు కేంద్రాల సమాచారాన్ని అందజేసుకున్నాయి. న్యూక్లియర్ కేంద్రాలపై దాడిని నిలువరించే క్రమంలో సమాచారాన్ని షేర్ చేసుకున్నట్లు విదేశాంగ శాఖ కార్యాలయం పేర్కొన్నది. దౌత్యపరమైన రీతిలోనే ఈ జాబితా మార్పిడి జరిగినట్లు తెలిసింది. అణుశక్తి కేంద్రాల సమాచారాన్ని పంచుకునేందుకు 1988 డిసెంబర్ 31వ తేదీన ఒప్పందం కుదిరింది. అయితే 1991 జనవరిలో ఆ ఒప్పందం అమలు జరిగింది. ప్రతి సంవత్సరం జనవరి ఒకటో తేదీన ఆ సమాచారాన్ని పంచుకుంటారు. అణు కేంద్రాల జాబితాను పంచుకోవడం ఇది 35వసారి అవుతుంది. 1992 జనవరి ఒకటో తేదీన తొలిసారి సమాచారాన్ని షేర్ చేసుకున్నారు.

# ఫిబ్రవరి 1 నుంచి భారీగా పెరగనున్న సిగరెట్, పాన్ మసాలా ధరలు

**న్యూస్ డెస్క్, 01 జనవరి (కెరటం న్యూస్):** కొత్త ఏడాదిలో సిగరెట్, పాన్ మలాసా ప్రియులకు కేంద్రం షాకిచ్చింది. ఫిబ్రవరి 1 నుంచి వీటి ధరలు భారీగా పెరగనున్నాయి. సిగరెట్, పాన్ మసాలాపై 40 శాతం జీఎస్టీ, బీడీలపై 18 శాతం జీఎస్టీ వర్తిస్తుందని కేంద్రం నోటిఫికేషన్ విడుదల చేసింది. పాన్ మసాలాపై ఆరోగ్య, జాతీయ భద్రతా సెస్ పెంపుతో పాటు.. పొగాకు సంబంధిత ఉత్పత్తులకు అదనంగా ఎక్సైజ్ సుంకం విధించింది. ఇవి కూడా ఫిబ్రవరి1 నుంచి అమల్లోకి రానున్నది. తయారీ కేంద్రాల ఉత్పత్తి సామర్థ్యాన్ని బట్టి సెస్ చెల్లించవలసి ఉంటుందని కేంద్రం స్పష్టం చేసింది.

హెల్త్ సెక్యూరిటీ సే నేషనల్ సెక్యూరిటీ సెస్ బిల్లు 2025

పాన్ మసాలా తయారీపై ఆరోగ్య, జాతీయ భద్రతా సెస్, పొగాకు ఉత్పత్తులపై ఎక్సైజ్ డ్యూటీ విధించేలా పార్లమెంట్ రెండు బిల్లుల్ని గత డిసెంబర్ నెలలో ఆమోదించింది. హెల్త్ సెక్యూరిటీ సే నేషనల్ సెక్యూరిటీ సెస్ బిల్లు 2025కు ఉభయ సభలు ఆమోదం తెలిపాయి. వీటి ద్వారా వచ్చే నిధులను ప్రజా ఆరోగ్యం కోసం, జాతీయ భద్రతా బలోపేతానికి ఖర్చు చేయనున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు.

# తొలి వందే భారత్ స్లీపర్ ఈ రూట్‌లోనే.. ప్రకటించిన రైల్వే మంత్రి

**న్యూస్ డెస్క్, 01 జనవరి (కెరటం న్యూస్):** రైలు ప్రయాణికులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఎంతో ఆతృతగా ఎదురుచూస్తున్న వందే భారత్ స్లీపర్ రైళ్లు త్వరలో పట్టాలెక్కనున్నట్లు ప్రకటించింది. తొలి రైలు గౌహతి–కోల్‌కతా మధ్య అందుబాటులోకి రానున్నట్లు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ గురువారం ప్రకటించారు. ఈ రైలు సేవలను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జెండా ఊపి ప్రారంభించనున్నట్లు వెల్లడించారు.

విలేకరు సమావేశంలో అశ్వినీ వైష్ణవ్ మాట్లాడుతూ.. 'వందే భారత్ స్లీపర్ రైలు టెస్ట్ డ్రైవ్ పూర్తైంది. త్వరలో ఈ రైళ్లు ప్రయాణికులకు అందుబాటులోకి రానున్నాయి. తొలి రైలు గౌహతి–కోల్‌కతా మధ్య అందుబాటులోకి వస్తుంది. రాబోయే రోజుల్లో ఈ మార్గంలో వందే భారత్ స్లీపర్ రైలు సేవలను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జెండా ఊపి ప్రారంభిస్తారు. వందే భారత్ స్లీపర్.. ప్రయాణికులకు ప్రపంచ స్థాయి సౌకర్యాలు, మెరుగైన భద్రత, రాత్రిపూట సుదూర ప్రయాణాలకు ఆధునిక ప్రయాణ అనుభవాన్ని అందిస్తుంది' అని తెలిపారు. జనవరి 18–19 తేదీల్లో ఈ ప్రారంభోత్సవం ఉండొచ్చని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి పేర్కొన్నారు.

వందేభారత్ స్లీపర్182 వేగం

భారతీయ రైల్వేశాఖ ప్రతిష్టాత్మకంగా వందే భారత్ రైళ్లను ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. ఇప్పటికే దేశవ్యాప్తంగా పలు మార్గాల్లో ఈ రైళ్లు పరుగులు తీస్తున్నాయి. 2019లో ప్రారంభించిన వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌కు మంచి ఆదరణ లభిస్తున్నది. ఈ క్రమంలో రైల్వేశాఖ స్లీపర్ వర్షన్ అందుబాటులోకి తెచ్చింది. ఈ వందే భారత్ స్లీపర్ రైళ్లు మరికొన్ని రోజుల్లో పట్టాలెక్కించేందుకు సిద్ధమవుతోంది. ఇందులో భాగంగానే ఇప్పటికే ఈ రైలుకు ట్రయల్ రన్స్ చేపడుతున్నారు. రైలు వేగాన్ని పెంచేందుకు పలు పరీక్షలు నిర్వహిస్తున్నారు.

రాజస్థాన్ కోటా–నాగ్దా సెక్షన్ల మధ్య ట్రయల్స్ నిర్వహించారు. ఈ ట్రయల్స్ విజయవంతమైనట్లు రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. ఈ పరీక్షల్లో రైలు గరిష్టంగా గంటకు 182 కిలోమీటర్ల వేగాన్ని అందుకుంది. ఈ హైస్పీడ్‌లో వాటర్ టెస్ట్ కూడా నిర్వహించారు. ఇందుకు సంబంధించిన వీడియోని రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఎక్స్ వేదికగా షేర్ చేశారు. రైలు హైస్పీడ్‌తో దూసుకెళ్తున్నప్పటికీ నీళ్లతో నిండుగా ఉన్న గ్లాసులు మాత్రం తొణకకుండా స్థిరంగా ఉన్నట్టు వీడియోలో కనిపించింది. ప్రస్తుతం ఈ వీడియో వైరల్ అవుతోంది.

# న్యూఇయర్ వేళ రష్యాపై భారీ డ్రోన్ దాడి.. 24 మంది మృతి

**న్యూస్ డెస్క్, 01 జనవరి (కెరటం న్యూస్):** శాంతి చర్చల వేళ రష్యా–ఉక్రెయిన్ మధ్య ఏం జరుగుతుందో అర్థం కాని పరిస్థితి నెలకొంది. ఇటీవల రష్యా అధ్యక్షుడు పుతిన్ నివాసంపై డ్రోన్ దాడులతో ప్రపంచమంతా కలవరపాటుకు గురైంది. తాజాగా న్యూఇయర్ వేడుకల వేళ మరోసారి రష్యాలో డ్రోన్ దాడులు తీవ్ర కలకలం రేపుతున్నాయి.

ఖేర్సన్ రీజియన్‌లోని నల్ల సముద్రం తీరంలో కేఫ్ అండ్ హోటల్‌పై మూడు డ్రోన్లు దాడులు జరిగాయి. ఈ ఘటనలో 24 మంది చనిపోగా.. పలువురు గాయపడ్డారు. ప్రజలంతా నూతన సంవత్సర వేడుకల్లో ఉండగా ఈ దాడి జరిగినట్లుగా ఖేర్సన్ గవర్నర్ వ్లాదిమిర్ సాల్డో వెల్లడించారు. సుమారు 50 మంది గాయపడ్డారని చెప్పారు.

# మున్సిపల్ ఎన్నికల్లో వింత ఘటన.. ప్రత్యర్థి ఫారాలు చింపేసి ఏం చేశాడంటే..!

**న్యూస్ డెస్క్, 01 జనవరి (కెరటం న్యూస్):** మహారాష్ట్రలో ప్రస్తుతం మున్సిపల్ ఎన్నికల సందడి సాగుతోంది. ముంబై, పూణె లాంటి మహా నగరాలతో పాటు పలు మున్సిపల్ నగరాల్లో ఎన్నికలు జరుగుతున్నాయి. ఆయా పార్టీలకు చెందిన వ్యక్తులు నామినేషన్లు దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఒక వింతైన సంఘటన చోటుచేసుకుంది.

పూణె నగరంలోని 34వ వార్డు స్థానానికి ఇద్దరు అభ్యర్థులు ఉద్ధవ్ కాంబ్లీ, మచ్చీంద్ర ధవాలే నామినేషన్ పత్రాలు ఇచ్చారు. ధంకవాడి సహకర్‌నగర్ వార్డు కార్యాలయంలో బుధవారం నామినేషన్లు వేశారు. అయితే నామినేషన్ సందర్భంగా ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. ఈ క్రమంలో కాంబ్లీ అనే వ్యక్తి ధవాలే నామినేషన్ పత్రాలు లాక్కొని చించేసి నమిలేశాడు. దీంతో ధవాలే అవాక్కయ్యాడు. ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కాంబ్లీపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జనవరి 15న మున్సిపల్ ఎన్నికలు జరగనున్నాయి. ఎన్నికల ఫలితాలు మాత్రం జనవరి 16న విడుదల కానున్నాయి. ప్రధాన పార్టీల మధ్య ఫైటింగ్ నడుస్తోంది. నువ్వానేనా? అన్నట్టుగా ఫైటింగ్ సాగుతోంది. ఇప్పటికే స్థానిక ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి గెలిచి మంచి జోష్ మీద ఉంది.

# ముగ్గురు చిన్నారులను హత్య చేసి ఆత్మహత్య చేసుకున్న తండ్రి..!


**న్యూస్ డెస్క్, 01 జనవరి (కెరటం న్యూస్):** నంద్యాల జిల్లాలోని ఉయ్యాలవాడ మండలం తొడుములదీన్నే గ్రామంలో హృదయవిదారక ఘటన చోటుచేసుకుంది. మద్యం మత్తులో తండ్రే తన ముగ్గురు చిన్నారులను హత్య చేసి అనంతరం ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ దారుణ ఘటన గ్రామాన్ని తీవ్ర విషాదంలోకి నెట్టింది. స్థానికుల సమాచారం ప్రకారం వేములపాటి సురేంద్ర (34) అనే వ్యక్తి కుటుంబ కలహాల నేపథ్యంలో ఈ అఘాయిత్యానికి పాల్పడినట్లు తెలుస్తోంది. మద్యం మత్తులో ఉన్న సమయంలో తన పిల్లలపై దాడి చేసి హత్య చేసిన అనంతరం సురేంద్ర ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు భావిస్తున్నారు.

ఈ ఘటనలో తండ్రి చేతిలో ప్రాణాలు కోల్పోయిన చిన్నారులు సిగిన్నారుకు కావ్య (7), ధ్యానేశ్వరి (4), సూర్య గగన్ (2)గా గుర్తించారు. ఒక్కసారిగా ముగ్గురు పిల్లలు మృతి చెందడంతో గ్రామంలో తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి. ఇక పిల్లల తల్లి 8 నెలల క్రితమే మరణించినట్లు సమాచారం. ఈ ఘటన విషయం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలన చేపట్టారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తరలించి కేసు నమోదు చేశారు. కుటుంబ కలహాలే ఈ ఘటనకు కారణమై ఉండొచ్చని స్థానికులు చెబుతుండగా, పూర్తి వివరాలు దర్యాప్తులో వెల్లడవుతాయని పోలీసులు తెలిపారు. ఈ విషాద ఘటనతో గ్రామ ప్రజలు దిగ్భ్రాంతికి గురయ్యారు. చిన్నారుల మృతి ప్రతి ఒక్కరిని కలచివేసిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## జిల్లా అధికారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన హాస్టల్ వెల్ఫేర్ ఫోరం




**ఖమ్మం బ్యూరో, 01 జనవరి (కెరటం న్యూస్):** నూతన సంవత్సరం సందర్భంగా ఈరోజు హాస్టల్ వెల్ఫేర్ ఫోరం ఖమ్మం జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావు ఆధ్వర్యంలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ డిప్యూటీ డైరెక్టర్ మరియు వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ డిబిసిడిఓ శ్రీమతి గుడికందుల జ్యోతి, ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ శ్రీమతి నారి విజయలక్ష్మి లను మర్యాదపూర్వకంగా కలిసి కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం. జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వ ఎస్సీ బాలుర హాస్టల్ (బి) ఖమ్మం విద్యార్థులు తయారుచేసిన గ్రీటింగ్ కార్డ్స్ జిల్లా అధికారులకు అందిస్తూ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఫోరం జిల్లా కార్యదర్శి నెల్లూరి నాగేశ్వరరావు, కోశాధికారి కంభం తిరుపతిరావు, ఉపాధ్యక్షులు వీరభద్రరావు, వెంకటరెడ్డి, కోమలి, జాయింట్ సెక్రెటరీ మాధురి, నాగమణి, హనుమంతరావు, జి వెంకటేశ్వర్లు, వసతి గృహ సంక్షేమ అధికారులు కొత్త వెంకటేశ్వరరావు, వేణు, స్వప్న,అబ్దుల్ సత్తార్, స్టాలిన్, అస్రాపునిస బేగం, అంజిబాబు, శరత్ బాబు, హసీనా, నరేందర్, రమేష్, హనుమంతరావు, వరలక్ష్మి, సునీత, కరుణాకర్, వెంకటకృష్ణ, బాలు, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా అధికారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన హాస్టల్ వెల్ఫేర్ ఫోరం



**ఖమ్మం బ్యూరో, 01 జనవరి (కెరటం న్యూస్):** నూతన సంవత్సరం సందర్భంగా ఈరోజు హాస్టల్ వెల్ఫేర్ ఫోరం ఖమ్మం జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావు ఆధ్వర్యంలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ డిప్యూటీ డైరెక్టర్ మరియు వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ డిబిసిడిఓ శ్రీమతి గుడికందుల జ్యోతి, ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ శ్రీమతి నారి విజయలక్ష్మి లను మర్యాదపూర్వకంగా కలిసి కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం. జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వ ఎస్సీ బాలుర హాస్టల్ (బి) ఖమ్మం విద్యార్థులు తయారుచేసిన గ్రీటింగ్ కార్డ్స్ జిల్లా అధికారులకు అందిస్తూ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఫోరం జిల్లా కార్యదర్శి నెల్లూరి నాగేశ్వరరావు, కోశాధికారి కంభం తిరుపతిరావు, ఉపాధ్యక్షులు వీరభద్రరావు, వెంకటరెడ్డి, కోమలి, జాయింట్ సెక్రెటరీ మాధురి, నాగమణి, హనుమంతరావు, జి వెంకటేశ్వర్లు, వసతి గృహ సంక్షేమ అధికారులు కొత్త వెంకటేశ్వరరావు, వేణు, స్వప్న,అబ్దుల్ సత్తార్, స్టాలిన్, అస్రాపునిస బేగం, అంజిబాబు, శరత్ బాబు, హసీనా, నరేందర్, రమేష్, హనుమంతరావు, వరలక్ష్మి, సునీత, కరుణాకర్, వెంకటకృష్ణ, బాలు, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర క్యాలండర్ ఆవిష్కరించిన ఎంపీ వద్దిరాజు



**హైదరాబాద్ బ్యూరో, 01 జనవరి (కెరటం న్యూస్):** బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అభిమానులు "రవి అన్న యువసేన"పేరుతో నూతన సంవత్సర -2026 కేలండర్ ను ప్రచురించారు. నూతన సంవత్సరం సందర్భంగా యువసేన సభ్యులు పదేళ్ల నుంచి కేలండర్ ప్రచురించి రవిచంద్ర చేత ఆవిష్కరింపజేస్తున్నారు. అలాగే,ఈ ఏడాది కూడా ప్రచురించిన కేలండర్ ను గురువారం హైదరాబాద్ బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని క్యాంప్ కార్యాలయంలో ఎంపీ రవిచంద్ర ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ రవిచంద్ర సన్నిహితులు గుండ్లపల్లి శేషగిరిరావు, ఆకుల శ్రీనివాస్, యువసేన సభ్యులు నానబాల హరీష్, గౌరీశెట్టి వినోద్, గురుజాల అరవింద్, తట్టమర్తి కిరణ్,ఇండ్ల శ్రీకాంత్, సల్లా నిరంజన్, యరగాని కిరణ్, మునుగంటి భార్గవ్, జిల్లపల్లి ఉపేందర్, డీ.గణేష్, నానబాల నరేందర్, దన్నన దుర్గాప్రసాద్, మంకెన అజయ్ షేక్ సోహెల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నానబాల హరీష్ తదితరులు ఎంపీ వద్దిరాజును శాలువాలతో సత్కరించి, పుష్పగుచ్ఛమిచ్చారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారంతా మిఠాయిలు పంచుకుని పరస్పరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు.



# ఎస్సీ బాలుర హాస్టల్ (బి)విద్యార్థులను అభినందించిన జిల్లా కలెక్టర్




**ఖమ్మం ఎడ్యుకేషన్, 01 జనవరి (కెరటం న్యూస్):** షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో పంపిణీ చేసిన గ్రీటింగ్ కార్డ్స్ పై ఖమ్మం నగరంలోని ప్రభుత్వ ఎస్సీ బాలుర హాస్టల్ 'బి' విద్యార్థులు తమ సృజనాత్మక ప్రతిభను చాటుకుంటూ ప్రభుత్వం అందిస్తున్న పథకాలకు సంబంధించిన కొటేషన్స్ పొందుపరుస్తూ, స్వయంగా తయారు చేసిన అందమైన గ్రీటింగ్ కార్డులను జిల్లా కలెక్టర్ శ్రీ అనుదీప్ దురిశెట్టి దంపతులకు, అదనపు కలెక్టర్ శ్రీ పి.శ్రీనివాస రెడ్డి కి, జిల్లా అధికారులు శ్రీమతి గుడికందుల జ్యోతి, నారీ విజయలక్ష్మి, టీఎన్జీవోస్ అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి కొనిదెన శ్రీనివాస్ లకు అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థులు ఎంతో శ్రద్ధతో, కృషితో రూపొందించిన ఈ గ్రీటింగ్ కార్డులు వారిలోని ప్రతిభ, సృజనాత్మకతతో




పాటు సామాజిక బాధ్యతను ప్రతిబింబించాయని ఈ సందర్భంగా అధికారులు విద్యార్థులను అభినందిస్తూ, భవిష్యత్తులో మరింత ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని ప్రోత్సహించారు.జిల్లాలో హాస్టల్ సంక్షేమ అధికారులు మరియు సిబ్బంది విద్యార్థులకు అందిస్తున్న మార్గదర్శకత్వం, స్ఫూర్తిదాయక కార్యక్రమాలు హర్షనీయమని అధికారులు ప్రశంసించారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించి, వారి వ్యక్తిత్వ వికాసానికి దోహదపడతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీమతి గుడికందుల జ్యోతి, వసతి గృహ సంక్షేమ అధికారి కోటపాటి రుక్మారావు, సూపర్నిడెంట్స్ రహీముద్దీన్, వెక్కిరాల శ్రీనివాస్, సముద్రాల శ్రీనివాస్, ఆఫీస్ సిబ్బంది అస్లాం ఖాన్, శంకర్, రాకేష్,నెల్లూరి నాగేశ్వరరావు, వెంకటరెడ్డి, తిరుపతిరావు, నరేందర్, రమేష్, హనుమంతరావు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రముఖ కాంట్రాక్టర్ బోడ గోపులు మృతి పట్ల వడ్డెబోయిన సంతాపం



**ఖమ్మం టౌన్, 01 జనవరి (కెరటం న్యూస్):** ప్రముఖ కాంట్రాక్టర్ డివిజన్ ప్రముఖులు బోడ గోపులు మృతి పట్ల డివిజన్ లోని రిక్కాబజార్ లోని వారి నివాసానికి వెళ్లి 25 వ డివిజన్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు వడ్డెబోయిన నరసింహారావు వారి భౌతికకాయాని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించి నివాళులు అర్పించి వారి కుటుంబానికి సంతాపాన్ని సానుభూతిని తెలిపారు ఈ సందర్భంగా వడ్డెబోయిన మాట్లాడుతూ గోపులు గారు ఆకస్మికంగా మరణించడం పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ ఎన్నికలలో నాకు చేదోడు వాదోడుగా ఉండే వారు అని ఆయన మరణం తీరని లోటు అని ఆవేదన వ్యక్తం చేశారు సంతాపం తెలిపిన వారి లో డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు దాసరి పూర్ణ నాగిశెట్టి రాధాకృష్ణ ప్రముఖులు వంజాకు లక్ష్మీ నారాయణ గోళ్ళ వెంకట్ కోదాటి గిరి దామ స్వరూప వంజాకు సతీష్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## టీజీటీఏ డైరీని ఆవిష్కరించిన సీఎం రేవంత్‌రెడ్డి




**హైదరాబాద్ బ్యూరో, 01 జనవరి (కెరటం న్యూస్):** తెలంగాణ తహశీల్దార్స్ అసోసియేషన్(టీజీటీఏ) నూతన సంవత్సర డైరీ, కాలెండర్‌లను సీఎం రేంత్‌రెడ్డి ఆవిష్కరించారు. గురువారం తెలంగాణ రెవెన్యూ ఉద్యోగుల జేఏసీ ఛైర్మన్ వి.లచ్చిరెడ్డి నేతృత్వంలో సీఎం రేవంత్‌రెడ్డిని టీజీటీఏ ప్రతినిధుల బృందం కలిసింది. ఈ సందర్భంగా టీజీటీఏ నూతన సంవత్సర డైరీ, కాలెండర్‌లను సీఎం రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు.కార్యక్రమంలో టీజీటీఏ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.రాములు, మహిళా అధ్యక్షురాలు ఎం.రాధ, ప్రధాన కార్యదర్శి రమేష్ పాక, సెక్రటరీ జనరల్స్ పూల్‌సింగ్‌చౌహాన్, సీహెచ్.శ్రీనివాస్, కార్యదర్శి సరిత, తదితరులు పాల్గొన్నారు.



## కలెక్టర్ కు టీజీవో నూతన సంవత్సర శుభాకాంక్షలు



**ఖమ్మం బ్యూరో, 01 జనవరి (కెరటం న్యూస్):** తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొంగర వెంకటేశ్వరరావు మోదుగు వేలాద్రి ఆధ్వర్యంలో శ్రీ దూరిశెట్టి అనుదీప్ ఐఏఎస్ కలెక్టర్ మరియు జిల్లా మ్యాజిస్ట్రేట్ గారిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా టీజీవో నూతన క్యాలెండర్ మరియు టేబుల్ క్యాలెండర్ ను కలెక్టర్ గారిచే ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. తర్వాత టీజీవో జిల్లా కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్రీ కొంగర వెంకటేశ్వరరావు శ్రీ మోదుగు వేలాద్రి నూతన సంవత్సర కేకును కట్ చేసి జిల్లా కార్యవర్గ సభ్యులకు గెజిటెడ్ అధికారులకు ఉద్యోగులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా కార్యాలయంలో ఈ కార్యక్రమంలో రాష్ట్ర రాష్ట్ర బాధ్యులు శ్రీ కొండపల్లి శేష ప్రసాద్ , హౌస్ బిల్డింగ్ సొసైటీ జిల్లా కార్యదర్శి డాక్టర్ పి విజయ్ కుమార్, మహిళా అధ్యక్షురాలు శ్రీమతి ఉషశ్రీ, కార్యదర్శి శ్రీమతి సుధారాణి, జిల్లా కార్యవర్గ సభ్యులు కనపర్తి వెంకటేశ్వర్లు, రమేష్, సతీష్, భాస్కర్, తాజుద్దీన్, అరుణకుమారి, మంజుల, వరప్రసాద్, శారద, ప్రిన్సిపల్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి శ్రీమతి నవీన జ్యోతి, జిల్లా వ్యవసాయ అధికారి దన్సరి పుల్లయ్య, తెలంగాణ గెజిటెడ్ జూనియర్ కాలేజ్ లెక్చరర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు ప్రమీల, కార్యదర్శి నాగేశ్వరరావు, డిగ్రీ కళాశాల అధ్యాపకులు బానోత్ రెడ్డి, బూరుగు శ్రీనివాసు, కుక్కల కార్తీక్, రవికుమార్, పల్లా శ్రీనివాస్, రామచందర్ డాక్టర్ రవి కిరణ్, ప్రవీణ్ కుమార్, తదితరులు హాజరైనారు.



# కలెక్టర్ కు టిఎన్జీవోస్ నూతన సంవత్సర శుభాకాంక్షలు




**ఖమ్మం బ్యూరో, 01 జనవరి (కెరటం న్యూస్):** నూతన సంవత్సరం సందర్భంగా ఈరోజు ఖమ్మం జిల్లా కలెక్టర్ క్యాంప్ ఆఫీస్ లో ఖమ్మం జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి గారిని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా సమగ్ర అభివృద్ధికై కలెక్టర్ గారు చేస్తున్న కృషిని యూనియన్ నాయకులు కొనియాడారు.జిల్లా ప్రజల సమస్యలను సత్వరం పరిష్కరించడంలో కలెక్టర్ గారి పాత్ర విశేషమని, భవిష్యత్తులో కూడా ఇదే విధంగా ప్రజల అభ్యున్నతికి కృషి కొనసాగించాలని కోరారు.జిల్లాలో విద్య, వైద్యం, వ్యవసాయం, సామాజిక సంక్షేమ రంగాల అభివృద్ధికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల్ని సమర్థవంతంగా అమలు చేసి ప్రజల నమ్మకాన్ని గెలుచుకుంటూ ఖమ్మం జిల్లాను రాష్ట్రంలో ఆదర్శ జిల్లాగా గెలుపుతున్న కలెక్టర్ గారిని అభినందించారు.అలాగే పారదర్శక పరిపాలన,ఉద్యోగుల సమస్యల పరిష్కారం, పట్ల కలెక్టర్ గారి నిబద్ధతను ప్రశంసిస్తూ, భవిష్యత్తులో కూడా ఉద్యోగులకు, ప్రజలకు మరింత సహకారం అందించాలని కోరారు. జిల్లా అభివృద్ధి కార్యక్రమాల్లో టిఎన్జీవోస్ యూనియన్, జిల్లా ఉద్యోగులు ఎల్లప్పుడూ తమ వంతు కృషి చేస్తారని ఈ సందర్భంగా యూనియన్ నాయకులు తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ దంపతులకు పుష్పగుచ్చం తో సత్కరించి, పదివేల రూపాయల విలువ చేసే వెయ్యి నోటు పుస్తకాలను అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో టిఎన్జీవోస్ ఖమ్మం జిల్లా కార్యదర్శి కొనిదెన శ్రీనివాస్, అసోసియేటెడ్ అధ్యక్షులు కొమరగురి దుర్గాప్రసాద్, సెంట్రల్ యూనియన్ కార్యదర్శి జెడ్.ఎస్. జైపాల్, టీఎన్జీవోస్ యూనియన్ ఉపాధ్యక్షులు ఎర్ర రమేష్, శ్రీధర్ సింగ్, లలిత కుమారి, అస్లాం ఖాన్, జాయింట్ సెక్రెటరీలు తాళ్లూరి శ్రీకాంత్, కోణార్ హరికృష్ణ, భూస చంద్రశేఖర్, రాధికా రెడ్డి, మహిళ కన్వీనర్ మంజుల, ఆర్గనైజింగ్ సెక్రెటరీ పెద్దినేని రాధాకృష్ణ, టీఎన్జీవోస్ నగర అధ్యక్షులు బెజ్జంకి ప్రభాకర చారి, కార్యదర్శి ఆంజనేయులు, హాస్టల్ వెల్ఫేర్ ఫోరం అధ్యక్షులు కోటపాటి రుక్మారావు, కార్యదర్శి నాగేశ్వరరావు, మెడికల్ ఫోరం అధ్యక్షులు సైదులు, మున్సిపల్ ఫోరం అధ్యక్షులు సుధాకర్, పంచాయతీ కార్యదర్శుల ఫోరం అధ్యక్షులు ఫజల్, యూనియన్ నాయకులు కొప్పుల దిలీప్, వి.శంకర్, కే.తిరుపతిరావు, ఎస్ కే జిలాని, యాకూబ్, వెంకటరెడ్డి అబ్దుల్ సత్తార్, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు టీజేఎఫ్ అండగా ఉంటుంది

- టి యు డబ్ల్యూ జే టిజేఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ
- ఖమ్మం ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక
- ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా గుద్దేటి రమేష్ బాబు తిరిగి రెండోసారి ఎన్నిక
- అట్ట హాసంగా న్యూ ఇయర్ వేడుకలు



**ఖమ్మం బ్యూరో, 01 జనవరి (కెరటం న్యూస్):** జర్నలిస్టులకు ఏ కష్టం వచ్చినా తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ టిజెఎఫ్ అండగా ఉంటుందని యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆకుతోటి ఆదినారాయణ అన్నారు. నూతన సంవత్సర సందర్భంగా ఖమ్మం ప్రెస్ క్లబ్ లో గురువారం న్యూ ఇయర్ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు (టీజేఎఫ్ )జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి హాజరయ్యారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు న్యూ ఇయర్ కేక్ ను కట్ చేసి వేడుకలను ఘనంగా ప్రారంభించారు. అనంతరం ప్రెస్ క్లబ్ కమిటీ (టీజేఎఫ్) మహాసభ గుద్దేటి రమేష్ బాబు అధ్యక్షతన జరిగింది. ఈ సభలో జిల్లా అధ్యక్షులు ఆకుతోట




ఆదినారాయణ మాట్లాడుతూ... ఖమ్మం జిల్లాలో జర్నలిస్టులకు ఏ సమస్య వచ్చిన ఎంతటి కష్టం వచ్చినా తమ యూనియన్ అండగా నిలుస్తుందని అన్నారు. ఇళ్ల స్థలాలు, అక్రిడేషన్లు, హెల్త్ కార్డుల ఇతర జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో పాలక పార్టీలు ద్వంద వైఖరి అవలంబిస్తున్నాయని, జర్నలిస్టుల హక్కుల సాధన కోసం చేసే ఉద్యమాలలో తమ యూనియన్ ముందుంటుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో జరగబోయే ఆందోళన కార్యక్రమంలో జర్నలిస్టులు పెద్ద ఎత్తున భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి మాట్లాడుతూ... ప్రెస్ క్లబ్ కమిటీ చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలతో ప్రెస్ క్లబ్ సుందరంగా రూపు దిద్దుకుందని ఇదే సమిష్టి కృషితో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

**ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా గుద్దేటి రమేష్ బాబు తిరిగి రెండోసారి ఎన్నిక:** గురువారం జరిగిన ప్రెస్ క్లబ్ కమిటీ మహాసభలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ (టీజేఎఫ్) కమిటీ అధ్యక్షులుగా గుద్దేటి రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శిగా కొరకొప్పల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి తిరిగి రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా ముత్యాల కోటేశ్వరరావు, పోన్నేబోయిన పానకాలరావు, వి5 యాదగిరి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎస్ .వెంకట్ రెడ్డి, సహాయ కార్యదర్శులుగా , మూల జీవన్ రెడ్డి, ఉల్లోజు రమేష్, దండాల ప్రభాకర్ రెడ్డి, ప్రచార కార్యదర్శులుగా నల్లమోతు శ్రీనివాస్, కూరపాటి నరేష్, పులి శ్రీను, ఈసీ మెంబర్లుగా ఎ .మురళి, లక్ష్మణ్, ఇసంపల్లి వెంకటేశ్వర్లు, శంకర్,అప్పారావు, విశ్వ సేన రవీందర్, రోసి రెడ్డి, శ్రీధర్, రాజేంద్రప్రసాద్ తోపాటు మొత్తం 21 మందితో ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు మందులు ఉపేందర్, నగర కమిటీ ప్రధాన కార్యదర్శి అమరవరపు కోటేశ్వరరావు, సంతోష్, మహిళ ప్రతినిధి వంగూరి ఈశ్వరి, గోవింద్, నాయకులు పెంటి వెంకటేశ్వర్లు, వేణుగోపాల్, నాగరాజు, ఐలయ్య, ప్రసాద్, ఆదినారాయణ, రవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా నూతన సంవత్సర వేడుకలు

### .ఇన్సిడెంట్ ఫ్రీ/ యాక్సిడెంట్ ఫ్రీ న్యూ ఇయర్..
### 140 మద్యం మత్తు డ్రైవింగ్ కేసులు..
### 496 జరిమానా కేసులు నమోదు.

**సూర్యాపేట, 01 జనవరి (కెరటం న్యూస్):** జిల్లా, వ్యాప్తంగా 2026 నూతన సంవత్సర వేడుకలు ఎలాంటి అవాంఛనీయ, సంఘటనలు చోటుచేసుకోకుండా ఇన్సిడెంట్ ఫ్రీ/ యాక్సిడెంట్ ఫ్రీ గా ప్రశాంతంగా ముగిశాయి. జిల్లా పోలీసుల ముందస్తు పకడ్బందీ ప్రణాళికలు, నిరంతర నిఘా, క్షేత్రస్థాయి సమన్వయంతో అమలు చేసిన భద్రతా చర్యల, ఫలితంగా నూతన సవత్సర వేడుకలు సజావుగా సాగాయి.డిసెంబర్ 31 న్యూ ఇయర్ సందర్భంగా, జిల్లా ఎ.స్పి నరసింహ ఐ.పీ.ఎస్ తన కార్యాలయం నుండి అత్యున్నత స్థాయిలో నేరుగా భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు. క్షేత్రస్థాయిలో ఉన్న అధికారులకు ఎప్పటికప్పుడు తగు ఆదేశాలు జారీ చేశారు. సూర్యాపేట డివిజన్ డి.ఎస్పీ ప్రసన్న కుమార్, కోదాడ డివిజన్ డి.ఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, సర్కిల్ ఇన్స్పెక్టర్ లు క్షేత్రస్థాయిలోనే ఉండి విధులు నిర్వర్తించారు. వాహనాలు సజావుగా సాగడం, నిబంధనల కట్టుదిట్టమైన అమలు, ప్రజలు సురక్షితంగా వేడుకలు జరుపుకునేలా, విస్తృత చర్యలు చేపట్టారు. రోడ్డు ప్రమాదాలు, ఇతర అనుకోని సంఘటనలు జరగకుండా నివారించేందుకు 2025 డిసెంబర్ 31 రాత్రి నుంచి 2026 జనవరి 1 ఉదయం వరకు, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై పోలీసులు,విస్తృత తనిఖీలు చేపట్టారు. ప్రత్యేక డ్రైవ్‌లో మద్యం మత్తులో, వాహనాలు నడిపిన 140 మందిని గుర్తించి వారిపై చట్టప్రకారం కేసులు నమోదు చేయడం జరిగినది. ట్రాఫిక్ నియమ నిబంధనలు ఉల్లంఘించి, వాహనాలు నడుపుతున్న 496 వాహనాలపై జరిమానా కేసులు నమోదు చేయడం జరిగింది. న్యూ ఇయర్ వేడుకల సందర్భంగా, జిల్లా పోలీసుల విస్తృత ప్రణాళికలు కారణంగా ఎక్కడా రోడ్డు ప్రమాదాలు, గొడవలు జరగలేదని ఎస్పి నరసింహ ఐ.పి.ఎస్ వెల్లడించారు. ప్రజా భద్రతా, దృష్ట్యా రోడ్లపై బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ప్రమాదకరమైన చర్యలకు దూరంగా ఉండాలని ఎ.స్పి విజ్ఞప్తి చేశారు.

## మున్సిపల్ ముసాయిదా ఓటర్ లిస్ట్ ప్రజలకు అందుబాటులో

### -మున్సిపల్ కమీషనర్ సి.ఏచ్.హన్మంత రెడ్డి.



**సూర్యాపేట, 01 జనవరి (కెరటం న్యూస్):** స్టేట్ ఎలక్షన్ కమిషన్,ఆదేశంల మేరకు పురపాలక సంఘము, సూర్యాపేట నకు సంబంధించిన, 48 వార్డు ల ముసాయిదా ఓటర్ లిస్ట్ ను ప్రజలకు అందుబాటులో, ఉంచుట జరిగింది.అని మున్సిపల్ కమీషనర్ సి.ఏచ్.హన్మంత రెడ్డి తెలిపారు, ప్రజల సౌకర్యార్థం మున్సిపల్ కార్యాలయం, జిల్లా కలెక్టర్ కార్యాలయం,యమ్.అర్.ఓ కార్యాలయం,ఎం.పి.డి.ఓ కార్యాలయం లో అందుబాటులో ఉంచుట జరిగింది అన్నారు,ప్రజలు ఓటర్ లిస్ట్ లో పేర్లు మరియు చిరునామాల పై అభ్యంతరాలు ఉంటే నేరుగా కార్యాలయ పని వేళ్ళలో లిఖిత, పూర్వకంగా తేదీ.04.01.2026 న మ.గ.3.00 ల వరకు మున్సిపల్ కార్యాలయం లో సమర్పించాలి అన్నారు,మరియు తేదీ.05.01.2026 న ఉ.గ.11.00 లకు మున్సిపల్ కార్యాలయంలో, ఎన్నికల కమిషన్ గుర్తింపు పొందిన జాతీయ,ప్రాంతీయ పార్టీల వారితో సమావేశం ఏర్పాటు చేయుట జరుగునన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ బుచ్చిబాబు, టి.పి.వో సోమయ్య,ఆర్వో కళ్యాణి,బి.ఐ.ప్రశాంత్,ఆర్.ఐలు జానపాటి నాగయ్య, ఏ.శ్రీను,గౌసుద్దీన్, అజీముద్దీన్, ఎస్.ఎస్.ఆర్.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## ప్రగతి సారథికి నూతన సంవత్సర శుభాకాంక్షలు

### సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌ను కలిసిన మంత్రి పొంగులేటి



**హైదరాబాద్ బ్యూరో, 01 జనవరి (కెరటం న్యూస్):** డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో నూతన సంవత్సర సందడి ఉప్పొంగింది. నూతన సంవత్సరంలోకి అడుగుపెట్టిన వేళ.. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని ఆయన ఛాంబర్‌లో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛం అందజేసి హృదయపూర్వక నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఇద్దరు నేతలు ఆత్మీయంగా కరచాలనం చేసుకుని, కొత్త ఏడాదిలో ప్రజా పాలనను మరింత ఉన్నత శిఖరాలకు చేర్చాలని సంకల్పించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## అధికారులను కలిసిన పాలకవర్గ సభ్యులు



**ఇనుగుర్తి, 01 జనవరి (కెరటం న్యూస్):** మండల కేంద్రంలో నూతనంగా ఎన్నికైన పాలకవర్గం సభ్యులు సర్పంచ్ తమ్మడపల్లి కుమార్ ఆధ్వర్యంలో ప్రభుత్వ అధికారులను మర్యాదపూర్వకంగా కలిశారు. ఇనుగుర్తి గ్రామ పాలకవర్గం సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు, మరియు గ్రామ ప్రముఖులు సర్పంచ్ తమ్మడపల్లి కుమార్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ అధికారులు ఎస్ ఐ కరుణాకర్, ఎంపీడీవో పార్థసారథి,తహసీల్దార్ లను నూతన ఆంగ్ల నామ సంవత్సరం పురస్కరించుకొని, పూల బొకే అందించి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇనుగుర్తి పట్టణ,మండలం లొ పార్టీలకతీతంగా సమస్యల పరిష్కారానికి, అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సత్తూరి యాదగిరి, వార్డ్ మెంబర్లు ఇస్తారు, దేవులపల్లి వెంకన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు చిన్నాన్న కట్టయ్య, వల్లల మురళి, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్. జీవి మురళికి న్యూ ఇయర్ శుభాకాంక్షలు

### దాసరి శ్రీను తెలంగాణ ఉద్యమ నాయకులు



**ఖమ్మం నగరం, 01 జనవరి (కెరటం న్యూస్):** ఖమ్మం పట్టణ ప్రముఖ డాక్టర్ జి వి మురళి తెలంగాణ హాస్పిటల్ న్యూరో సర్జన్ వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ ఉద్యమకారుడు దాసరి శ్రీను, ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర నాయకులు జై భీమ్ నారమళ్ళ వెంకన్న, బిందె రమేష్, సోషల్ మీడియా పాగ యోనా తదితరులు పాల్గొని డాక్టర్ జి వి మురళికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఘనంగా జానీ పాషా జన్మదిన వేడుకలు



**గీసుకొండ, 01 జనవరి (కెరటం న్యూస్):** యువ నాయకుడు జానీ పాషా జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పుట్టినరోజు సందర్భంగా పలువురికి పండ్లు పంచిపెట్టారు. ఆయనకు శ్రేయోభిలాషులు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేస్తూ సంబరాలు జరిపారు.జానీ పాషా సామాజిక సేవల పట్ల చూపుతున్న నిబద్ధతను ఈ సందర్భంగా పలువురు ప్రశంసించారు. యువతకు ఆదర్శంగా నిలుస్తూ, ప్రజా సంక్షేమ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, యువకులు, మిత్రులు తదితరులు పాల్గొన్నారు. జన్మదిన వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించారు.

## రైతుల అభివృద్ధికి సర్కారు ప్రాధాన్యం

### కందుల కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి-తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



**వికారాబాద్ , 01 జనవరి (కెరటం న్యూస్):** రైతుల సంక్షేమం, అభివృద్ధికి కాంగ్రెస్ సర్కారు ప్రాధాన్యం ఇస్తోందని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నారు.గురువారం తాండూరు మార్కెట్ కమిటి ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ, నాఫెడ్, సెర్ఫ్ సంస్థ సహాకారంతో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేశారు. మార్కెట్ కమిటి చైర్మన్ పట్లోళ్ల బాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి చైర్మన్, డైరెక్టర్లతో కలిసి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు మద్దతు ధర అందిస్తూ ఆదుకునేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు.రైతుల సంక్షేమంతో పాటు అభ్యున్నతిని ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. మార్కెట్ కమిటిలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు ధారాసింగ్, డీసీసీబీ జిల్లా వైస్ చైర్మన్ రవీందర్ గౌడ్, ఏఎంసీ వైస్ చైర్మన్ నర్సిరెడ్డి, ది గ్రేన్ అండ్ సీడ్స్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకట్రాములు గౌడ్, ప్రధాన కార్యదర్శి పటేల్ కిరణ్ కుమార్, మార్కెట్ కమిటి డైరెక్టర్లు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌టియు కాలెండరు ఆవిష్కరించిన మంత్రి పొంగులేటి



**ఖమ్మం ఎడ్యుకేషన్, 01 జనవరి (కెరటం న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ మరియు ఉపాధ్యాయులకు నూతన 2026 సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ, రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావలసిన అన్ని రకాల బకాయిలు, కరువు భత్యం బకాయిలు, ఓపియస్ పై నిర్ణయం మరియు పి. ఆర్. సి. పై సానుకూల నిర్ణయం తీసుకుంటామని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారు 2026 సంవత్సర రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం కాలెండరు ఆవిష్కరణ సమయంలో హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఖమ్మంజిల్లా అధ్యక్షులు దొడ్డా వరప్రసాదరావు, ప్రధాన కార్యదర్శి కరామత్ అలీ, అసోసియేట్ అధ్యక్షులు అరుణాకర్, బాణోత్ రాము, ఆర్థిక కార్యదర్శి శ్రీధర్‌బాబు జిల్లా కార్యవర్గ సభ్యులు షేక్ సైదా,బోణాల సీతారామారావు, అల్తాఫ్, నాగేశ్వరరావు,జమాల్ లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.